# కనువిందు చేసిన అందెల రవళి



విశాఖపట్నం- కల్చరల్, న్యూస్‌లైన్ : అందెల రవళి కనువిందు చేసింది. నాట్య భంగిమలు సమ్మోహనపరచాయి. విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో మంగళవారం రాత్రి ప్రవాసాంధ్ర వర్ధమాన నర్తకి నీలిమ ఆర్.కాకర్లపూడి కూచిపూడి నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. రాగమాలికలో తాండవ నృత్య హరి యోజనతో ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. డాక్టర్ వెంపటి చిన సత్యం నృత్యం సమకూర్చిన నీల మేఘ శరీరా... కృతికి నీలిమ చక్కటి హావభావాలతో ప్రదర్శించిన తీరు ప్రేక్షకుల్ని మధురోహల్లో తేలియాడించిం ది. సిద్ధేంద్ర యోగి సమకూర్చిన భామా కలాపం, ఎటువంటివాడు వాడు... పల్లవితో కల్యాణ రాగంలో సాగే పదం కళాకారిణి ప్రతిభకు గీటురాయిగా నిలిచింది. దశావతార శబ్దం, పుత్రికా తిల్లానా తదితర అంశాలు ఈ నృత్య ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి కళా క్షేత్ర ప్రిన్సిపాల్ హరిరామ్మూర్తి నట్టువాంగ నిర్వహణలో ఈ ప్రదర్శన ఆద్యంతం రసవత్తరంగా సాగింది. శాంతి గాత్ర సహకారమందించగా మృదంగంపై సూర్య కాంతీలాల్, వాయులీనంపై సత్య విశాల్, వేణువుపై టి.అచ్యుత రావు సహకరించారు. ఐడీబీఐ విశాఖపట్నం ప్రాంతీయ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎస్ శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా

# బాధ్యతలు స్వీకరించిన రాజు



బాధ్యతలు స్వీకరిస్తున్న రాజు

ఏయూ క్యాంపస్, న్యూస్‌లైన్ : ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఐసెట్ కన్వీనర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. పరిశోధనలకు పెద్దపీట వేస్తామని, దీనికి అవసరమైన అధునాతన వసతులతో ప్ర యోగశాలలు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలి పారు. పీజీ స్థాయిలో ఉపాధికి అవకాశముండే వివిధ కోర్సులను ప్రారంభించే ఆలోచన ఉందన్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులు ని ర్వహించడం ద్వారా విద్యార్థులు, పరిశోధకుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి ఏయూను మోడల్ యూనివర్సిటీగా రూపుదిద్దుతామని చెప్పారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజును ఏయూ వీసీ బీల సత్యనారాయణ, రిజిస్ట్రార్ పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి, ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది, ఏయూ టీచర్స్ ఆసోసియేషన్ (ఆటా) ప్రతినిధులు అభినందించారు.

## గానామృతం...

# రేష

విశాఖ రూరల్, న్యూ

పౌరసరఫరాల
లోపం కారణంగా
పెరిగిపోయాయి.
చేతివాటం ప్రదర్శిస్తు
గిస్తున్నారు. రేషన్ డి
జరగడం లేదని, కిరో
లేదని కలెక్టరేట్‌కు,
ఫిర్యాదులు వస్తున్నా
సాకుతో రేషన్ డిపో
ఇవ్వడం లేదు. పాడే
గిరిజనులు ఇటీవల
అధికారి దృష్టికి తీ
పరిధిలోని రేషన్ డి
ఇవ్వడం లేదని, రే
హాకరు కిరోసిన్ ఇ
మూకుమ్మడిగా మ
కార్యాలయానికి వచ్చి
తప్పుడు రికార్డులు
ర్డులు నిర్వహిస్తున్న
కులు ఇవ్వకుండానే
కొంతమంది డీలర్లు
కాలు చేయించకు
ఎవరైనా సంతకాల
వేలిముద్ర అయితే
తున్నారు. రేషన్‌కా
రేషన్ అయి పోయి
తున్నారు. కొంద
కానీ రికార్డుల్లో
ఉంటుంది. గుట్టు
కులు తరలించి
వస్తువుల నిల్వల

# ఇంట

విశాఖపట్నం,

ఈ నె
వరకూ ఇంట
సప్లిమెంటరీ
హించేం దుకు
లని జిల్లా రె
టరెడ్డి అధికా
రేట్‌లోని సమ

# సు

బోర్డు

విశాఖపట్నం